ప్రభాత
కడప-అన్నమయ్య
తెలుగు వారి దినపత్రిక
వార్త
ఆదివారం 16 నవంబర్ 2025

## 24 గంటల్లో హత్య కేసును చేధించిన పోలీసులు

పులివెందుల,నవంబర్ 15, ప్రభాత వార్త :


మాట్లాడుతున్న అర్బన్ సీఐ సీతారాంరెడ్డి

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన గొర్ల వంశీకృష్ణ(30) హత్య కేసును 24 గంటల్లో పోలీసులు చేధించారు. హత్యా నిందితుడు పప్పూరు రాఘవేంద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు పులివెందుల అర్బన్ ఎస్ఐ సీతారాం రెడ్డి తెలిపారు. శనివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంశీ కృష్ణ రాఘవేంద్ర భార్యతో సన్నిహితంగా ఉంటున్నాడని, అలాగే ఈ సన్నిహితం మరింత బలపడుతుందోనన్న అనుమానంతో నిన్న సాయంత్రం చిన్న రంగాపురం గ్రామం వద్ద అతను కత్తితో దాడి చేశాడని, ఈ దాడిలో వంశీకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో పులివెందుల సర్వజనఆస్పత్రికి తీసుకు వెళ్లడం జరిగిందని మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు తరలిస్తుండగా మధ్యలో చనిపోయాడని తెలిపారు. ఈ హత్యకు అనుమానమే ముఖ్య కారణమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాన్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, నూరు బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణ హాని ఉంది భద్రత కల్పించండి : సునీత

పులివెందుల , నవంబర్ 15 ప్రభాత వార్త :


డీఎస్పీ కార్యాలయం నుంచి బయటికి వస్తున్న దృశ్యం

మాజీ మంత్రి వైయస్ వివేక హత్య కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొనే వారి నుంచి మాకు ప్రాణ హాని ఉంది భద్రత కల్పించండి అంటూ మాజీ మంత్రి వైఎస్ వివేకానం దరెడ్డి కుమార్తె సునీతా ఆమె భర్త రాజశేఖర్ రెడ్డి లు డీఎస్పీ మురళి నాయక్ ను కలిసి కోరారు. శనివారం రాత్రి స్థానిక డిఎస్పి కార్యాలయంలో వారు కలిసి తమ ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి చుట్టూ కొంతమంది ఆకతాయిలు తిరుగుతున్నా రని నిఘా ఉంచి వారిని గుర్తించాలని విన్నవించారు. డీఎస్పీతో దాదాపు 40 నిమిషాల పాటు మాట్లాడారు. ఈ మధ్యకాలంలో తమ భూమిని కొంతమంది ఆక్రమించడం జరిగిందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అంతేకాకుండా వివేకా హత్య కేసు సంబంధించి నిందితుల బెయిల్ రద్దు పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున వారి వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇంటి వద్ద నిఘా ఉంచి ఆకతాయిలా కదలికలను గమనించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీడీఎస్ చెల్లింపుల్లో తప్పనిసరిగా జీఎస్‌టీఐఎన్ స్టేటస్ తనిఖీ చేయాలి

రాయచోటి, నవంబర్ 15 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవల పన్ను చట్టం 2017 కింద పన్ను చెల్లింపుదారులకు చెల్లింపులు చేసే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్నమయ్య జిల్లా రాయచోటిలో శనివారం ఒక అవగాహన సదస్సు జరిగింది. రద్దు చేయబడిన పన్ను చెల్లింపుదారుల ఖాతాలకు టీడీఎస్ జమ చేయడం వల్ల భారీగా రెవెన్యూ నష్టం జరుగుతోందని జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్, ఐఏఎస్, వాణిజ్య పన్నుల సంయుక్త కమిషనర్ జి. సుమతి, యస్. సుమయ అసిస్టెంట్ కమిషనర్, రాయచోటి మరియు చిరంజీవి, అసిస్టెంట్ కమిషనర్, మదనపల్లి అవగాహన కలిపించారు. టీడీఎస్ మినహాయించే ముందు, సంబంధిత కాంట్రాక్టర్ లేదా సరఫరాదారు యొక్క జీఎస్‌టీఐఎన్ యొక్క స్థితిని తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కమిషనర్ సుమతి ఉద్ఘాటించారు. జీఎస్‌టీఐఎన్ యాక్టివ్ గా ఉందో లేదో నిర్ధారించుకోవాలని వారు సూచించారు. జీఎస్‌టీఐఎన్ రద్దు చేయబడిన పన్ను చెల్లింపుదారుల ఖాతాలకు టీడీఎస్ మొత్తాలను జమ చేయడం వలన ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయ నష్టం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులను విడుదల చేసిన నేపథ్యంలో, వివిధ శాఖల అధికారులు యాక్టివ్‌గా ఉన్న పన్ను చెల్లింపుదారులకు మాత్రమే టీడీఎస్ జమ చేయాలని, తద్వారా పన్ను ఏకకాలంలో వసూలు అయ్యేలా చూడాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పన్ను చట్టాలను పకడ్బందీగా అమలు చేయడం మరియు ప్రభుత్వ ఆదాయాన్ని పరిరక్షించడంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్, వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ సుమతితో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ కూడా హాజరయ్యారు. వివిధ ఇంజినీరింగ్ శాఖలకు చెందిన టీడీఎస్ డిడక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు మరియు ముఖ్య సూచనలు జారి చేశారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన,

## నాణ్యతతో అమలు చేయాలి

రాయచోటి, నవంబర్ 15 ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, పనులను త్వరితగతిన, నాణ్యతతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మదనపల్లి, రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఈఓఆర్డీలు, డీడబ్ల్యుఎంఏ ఏపీఓలు, నీటిపారుదల శాఖ ఈఈలు డీఈలు ఏఈలు, గృహనిర్మాణ శాఖ ఈఈలు, డీఈలు, ఏఈలు, సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించిన అధికారులు, స్వర్ణాంధ్ర కేపీఐలకు మండల స్థాయి అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాధాన్యత ప్రాజెక్టులకు భూసేకరణ/కేటాయింపు,పీజీఆర్ఎస్ పరిష్కారం అత్యధిక పునఃప్రారంభం మరియు ఆడిట్ హైలైట్ చేసిన కేసులు ఉన్న మండలాలు వాట్సాప్ గవర్నెన్స్, రీసర్వే దశ 1 మరియు 2,స్వామిత్వ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ట్యాంకులు, స్వర్ణాంధ్ర KPIలు, హౌసింగ్, సాసా, మై స్కూల్ మై ప్రైడ్(విద్యా విభాగం) అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా వివిధ రకాల అభివృద్ధి, పథకాల అమ్లల్లో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కూల్ మై ప్రైడ్(విద్యా విభాగం) జిల్లాలో వివిధ పాఠశాలల ను దత్తత తీసుకున్న జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు తరచుగా పాఠశాలను సందర్శించి వారి విద్యా సామర్థ్యాన్ని మౌలిక సదుపాయాలను పరిశీలించి వారు సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి వారితో మాట్లాడి ప్రతిరోజు అరగంట పాటు ఒక్కొక్క విద్యార్థి రీడింగ్ ప్రాక్టీస్ చేయించాలని తద్వారా వారు సమాజంలో ధైర్యంగా అనర్గళంగా మాట్లాడడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఎమ్ఐ ట్యాంకులు మండల వారీగా ఎన్ని ఉన్నాయో, వాటిలో వర్షాలకు ఎన్ని ట్యాంకులు పూర్తిస్థాయిలో నిండినవి, 80 లేదా అంతకంటే తక్కువ శాతం నిండినవి ఎంపీడీవో,ఏఈలు సమన్వయం చేసుకొని నివేదికలు తయారు చేయాలని, అలాగే ఎమ్ఐ ట్యాంకుల నీటి నిలువల గురించి డ్వామా, ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు మండల గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను ప్రారంభించే సమయంలోనే పీడీలు, ఏపీడీలు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఏ విధంగా పనిచేస్తున్నారు, ఇలాంటి కొలతలు వేస్తున్నారని గమనించాలని ప్రభుత్వ ఉద్దేశించిన లక్ష్యాల మేరకు పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ సర్వే ఫేస్ 2 పనులలో జాయింట్ ఎల్ పి ఎం సమస్యలు తలెత్తకుండా నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. స్వామిత్వ పనులలో పురోగతి సాధించాలని, పిజిఆర్ఎస్ సంబంధించిన అర్జీలను నాణ్యతతో సరైన ఇండోర్స్ చేస్తూ పరిష్కరించాలని, ఏపీ సేవలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సర్టిఫికెట్లను తురితిగతిన అందజేసే విధంగా చూడాలని, డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమంలో సంబేపల్లి ములకలచెరువు, చిన్నమండెం తదితర మండలాలు వెనుకబడి ఉన్నాయని తెలిపారు. చెత్త సేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐవిఆర్ఎస్ కాల్స్‌లో పురోగతి సాధించాలన్నారు. నరేగా గ్రామీణ ఉపాధి పథకంలో పురోగతి సాధించాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల ముఖ్యమంత్రి పర్యటనలో వచ్చిన పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ సొమ్ము క్యాంపస్ రిక్రూట్మెంట్ కోసం జమ

అన్నమాచార్య యూనివర్సిటీ ముందు విద్యార్థులు ధర్నా


అన్నమాచార్య యూనివర్సిటీ ముందు ధర్నా చేస్తున్న విద్యార్థులు


జగన్మోహన్ రాజుకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థులు,విద్యార్థి సంఘం నాయకులు

రాజంపేట, నవంబర్15 ప్రభాతవార్త

రాజంపేట మండలం కొత్త బోయినపల్లి అన్నమాచార్య యూనివర్సిటీలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కోసం జమ చేసిన ఫీజు రీయంబర్స్మెంట్ సొమ్మును యాజమాన్యం క్యాంపస్ రిక్రూట్మెంట్ కోసం జమ చేసుకోవడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. యూనివర్సిటీ ముఖ ద్వారం ముందు బైఠాయించారు. విద్యార్థి సంఘం నాయకులు మద్దతు పలకడంతో వాతావరణం వేడెక్కింది.2021 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కోసం అక్కడ కళాశాలలో పనిచేస్తున్న శ్రీనివాసరావు అనే ఉద్యోగికి 15000 చొప్పున చెల్లించారు. ప్లేస్మెంట్ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాసరావు సుమారు కోటి రూపాయలు పైబడి విద్యార్థుల నుంచి సేకరించిన సొమ్ము స్వాహా చేశాడు. దీంతో ఆయన్ను ఉద్యోగం నుంచి యాజమాన్యం తొలగించింది. అయితే కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరుగా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ సొమ్మును నేరుగా యూనివర్సిటీ ఖాతాలోనే జమ చేస్తుంది. ఈ సొమ్మును విద్యార్థులు ప్లేస్మెంట్ కోసం 15000 చొప్పున జమ చేసుకున్నట్లు విద్యార్థులకు తెలిసింది. దీంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. లెస్మెంట్ అధికారిగా పని చేసినప్పుడే తాము ఆయనకు చెల్లించామని ఉద్యోగి కాకుండా ఎలా పోతారని విద్యార్థులు వాదనకు దిగారు. దీంతో యూనివర్సిటీ వద్ద రసాభాసగా మారింది. రాజంపేట రూరల్ పోలీసులు రంగంలోకి దిగి విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులకు నచ్చజెప్పి ఆందోళనను విరమింప చేశారు. ఒకవైపు యాజమాన్యం ప్లేస్మెంట్ అధికారిగా శ్రీనివాసరావు ను ఎప్పుడో తొలగించామని ఆయన మీద నిధులు స్వాహా చేసినందుకు కేసు కూడా నమోదు చేశామని విద్యార్థులకు చెప్పడం జరిగింది. దీంతో విద్యార్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చెమ్మతి జగన్మోహన్ రాజును కలిసి ఫిర్యాదు చేశారు.ప్లేస్మెంట్ పేరిట ఒక్కో విద్యార్థి నుంచి 15 వే!!!లరూపాయలుమేర వసూళ్లు చేశారని వివరించారు. విద్యార్థుల నుంచి కోటిన్నర రూపాయలు పైగా వసూలు చేశారని ఫిర్యాదు చేశారు. శ్రీనివాసరావు ప్లేస్మెంట్ అధికారిగా పనిచేసినప్పుడు తాము చెల్లించామని, ఉద్యోగి కాకుండా ఎలా పోతారని ప్రశ్నించారు. ఈ మొత్తం తమకు జమ చేయలేదని యాజమాన్యం చెబుతుంటే తమకేమి సంబంధమని విద్యార్థులు జగన్మోహన్ రాజుకు వివరించారు. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్థిక దోపిడిపై విచారణ జరిపించాలని వినతిపత్రం అందజేశారు.ఫీజుల ఆర్థిక దోపిడీపై విద్యార్థులకు అండగా ఉంటానని చమర్తి జగన్ మోహన్ రాజు హామీ ఇచ్చారు. ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా విద్యార్థులంతా కళాశాల యాజమాన్యానికి ఫీజులు కట్టారని,కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఫీజు రియంబర్స్మెంట్ సొమ్ము కళాశాల యాజమాన్యంకే చెల్లించడం జరుగుతుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.

## ప్రభుత్వం దృష్టికి అవకతవకలు

సబ్ కలెక్టర్‌కు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

రాజంపేట, నవంబర్15 ప్రభాతవార్త

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న అవకతవకలను విచారించాలని, అక్రమాలపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని విద్యార్థి సంఘాల నాయకులు రాజంపేట సబ్ కలెక్టర్ భావనకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈమేరకు రాజంపేట సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ఫీజు రియంబర్స్మెంట్ సొమ్మును ప్లేస్మెంట్ కోసం జమ చేశారని ఫిర్యాదు చేశారు. కోటిన్నర నిధులు విద్యార్థుల నుంచి వసూలు చేసి అన్యాయం చేశారని ఫిర్యాదు చేశారు.



## గంజాయి విక్రయిస్తున్న 9 మంది అరెస్ట్

- రూ.1.15లక్షలు విలువైన గంజాయి,
- రూ.96వేలు విలువైన మత్తు మందులు స్వాధీనం
- వివరాలు తెలిసిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప క్రైం, నవంబరు 15, ప్రభాతవార్త:

కడప డీటీసీ సర్కిల్ వద్ద శనివారం గంజాయి విక్రయిస్తున్న సురభి మహేష్ మరియు 8 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరెస్టు అయిన వారి వద్ద నుంచి రూ.1.15లక్షలు విలువైన గంజాయి, రూ.96వేలు విలువైన 1620 టేప్‌డాక్ 100 ఎంజీ ట్యాబెట్లను మరియు మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈకేసులో ముఖ్య సూత్రదారుడైన సురభి మహేష్ గతంలో పలు కేసులు ఉన్నాయని కడప టౌన్‌లోని పలు పీఎస్‌ల పరిధిలో, మరియు కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బల్లాపూర్‌లో గంజాయి కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ క్రమంలో అతనిపై నిఘా ఉంచడం జరిగిందని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తమ సిబ్బంది దాడులు చేసి శుక్రవారం మధ్యాహ్నం వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## కలికిరిలో యువకుడు దారుణ హత్య

- కేసు నమోదు చేయడంలో పోలీసుల జాప్యం
- పోలీసు స్టేషన్ ఎదుట తల్లిదండ్రులు ఆందోళన

కలికిరి, నవంబరు 15, ప్రభాతవార్త:


హత్యకు గురైన యువకుడు వినీత్‌కుమార్‌రాజు

కలికిరి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి యువకుడైన వినీత్‌కుమార్ రాజు(23)ను అతి కిరాతకంగా హత్య చేసి ఇంటి వద్ద పడేసి వెళ్లినట్లు మృతుడి తల్లి సుకన్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్న రామకృష్ణరాజు కుమారుడు వినీత్‌కుమార్‌రాజు కలికిరి క్రాస్‌లో ఉన్న అబూకర్ మొబైల్ షాపులో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి అబు మొబైల్స్ యజమాని అబూబకర్ కుమార్తె పుట్టిన రోజు కావడంతో యజమాని అబూబకర్ తన సన్నిహితులు నౌషాద్(బబ్లూ), అహ్మద్, నరేష్‌లకు విందు ఏర్పాటు చేశాడు. అనంతరం రాయచోటికి సినిమాకు వెళ్దామంటూ ఇంటి వద్ద ఉన్న వినీత్‌కుమార్‌రాజును తీసుకొని కారులో బయలుదేరి వెళ్లారు. అనంతరం ఊరు బయట అతి కిరాతకంగా వినీత్‌కుమార్ రాజు తలపై నరకి, చేతులు, కాళ్లపై దాడి చేసి చంపడం జరిగిందని మృతుని తల్లి సుకన్య ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కుమారున్ని హత్య చేసి తన ఇంటి వద్దే పడేసి పోయారని తల్లి సుకన్య బోరున విలపించింది. మృతుడి తండ్రి రామకృష్ణరాజు పీలేరు ఆర్టీసీ డిపోలో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్నాడు. తన కుమారునికి 3 నెలల్లో పెళ్లి చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ దుండగులు అబూబకర్, నౌషాద్, అహ్మద్, నరేష్‌లు హత్య చేసి తమ కుటుంబానికి దిక్కులేకుండా చేశారని తన కుమారున్ని హత్య చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసుల ముందు బోరున విలపించింది. శుక్రవారం అర్ధరాత్రి హత్య జరిగినా శనివారం సాయంత్రం అయినా కలికిరి సీఐ అనిల్‌కుమార్ కేసు నమోదు చేయడంలో జాప్యం చేయడంతో మృతుడి తల్లిదండ్రులు పోలీసు స్టేషన్ ఎదుట బైటాయించి ఆందోళనకు దిగారు. కేసు నమోదు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారని నిలదీయడంతో ఎట్టకేలకు మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కలికిరి సీఐ అనిల్‌కుమార్ కేసు నమోదు చేయడం జరిగింది.


ఆందోళన చేస్తున్న మృతుని కుటుంబీకులు

## కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు అరెస్ట్

మిగిలిన నిందితుల కోసం నాలుగు బృందాలతో గాలింపు

మదనపల్లె క్రైమ్ నవంబర్ 15 ప్రభాతవార్త.

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర తెలిపారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో నిందితుల అరెస్టు వివరాలను మీడియాకు తెలిపారు. డి.ఎస్.పి మహేంద్ర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మీడియాకు శనివారం మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ లోని గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో అనాథరైజ్డ్ గా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుగుతున్నాయి. ఈ రాకెట్లు సుమారు 15 మంది వరకు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం ఏడు మందిపై కేసు నమోదు చేయక వారిలో ఆరు మందిని శనివారం అరెస్ట్ చేశారు. మరో డాక్టర్ పరారీలో ఉండడంతో ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నట్లు డిఎస్పి తెలిపారు. వీరు కాక మరో ఎనిమిది మందిని గుర్తించి వారి పాత్ర పై దర్యాప్తు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం ఆనందపురం మండలం బొడ్డపాల్యం కు చెందిన సాడి కృష్ణ భార్య యమున (29) ఈనెల తొమ్మిదిన పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకు రావడం జరిగిందన్నారు. డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎ2 బెంగళూరుకు చెందిన ఓ డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెళ్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. మిగిలిన నిందితులను అదుపులోకి తీసుకోవడం కోసం నాలుగు బృందాలతో గాలింపులు చేపడుతున్నట్లు డిఎస్పి తెలిపారు. పోలీస్ బృందాలు కర్ణాటక, తెలంగాణ, గోవా రాష్ట్రాల్లో గాలిస్తున్నట్లు తెలిపారు.



రాజకీయ లబ్ధి కోసం

## ధర్నాల పేరుతో డ్రామాలాడుతున్న ఎంపీ

గత ప్రభుత్వ తప్పులకు ధర్నాలు చేయాలేదే

డ్రామాలు అవినాష్ రెడ్డి మానుకోవాలి

నియోజకవర్గ ఇన్చార్జి బిటెక్ రవి

పులివెందుల నవంబర్ 15 ప్రభాత వార్త :


సమావేశంలో మాట్లాడుతున్న బిటెక్ రవి

రాజకీయాలబ్దికోసం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ధర్నా పేరుతో డ్రామాలాడుతు న్నారని గత ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు మోసాలు జరిగాయని అప్పుడు ధర్నాలు చేయలేదే అని అవినాష్ రెడ్డి డ్రామాలు మానుకో అంటూ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి అన్నారు. శనివారం అంకాలమ్మ గూడూరు లోని సచివాలయం నందు రైతులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించడం చేతకాక, ఎంపీ అవినాష్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ధర్నాల పేరుతో డ్రామాలు ఆడుతున్నా రన్నారు.గత వైసీపీ ప్రభుత్వం లో జరిగిన తప్పుల గురించి అప్పుడేమీ ధర్నాలు చేయలేదే అని అవినాష్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు.జగనన్న ఇళ్ల పేరుతో మున్సిపాలిటీలో పేదల నుంచి వసూలు చేసిన 35 వేల రూపాయలు ఎందుకు రికవరీ చేయలేదు అని మీ వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాక్రిట్ సంస్థ పేరుతో ఇళ్లు కట్టకుండా డబ్బులు అన్ని సంస్థ ఖాతాలో వేసుకునీ మోసం చేస్తే ఏం చేశారు అని నంది పైపుల పేరుతో రైతుల నుంచి 42 కోట్లు రూపాయలు వసూలు చేసి ఎగ్గొడితేఆ సొమ్మును నష్టపోయిన రైతులకు ఎందుకు ఇప్పించలేదు అని మరి అపుడు ఎక్కడికి వెళ్లారు అని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలాని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేనేత నాయకులు తుంగభద్ర హై లెవెల్ నీటి సంఘ కమిటీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి , సమాధి పురం మార్కెట్ యార్డ్ చైర్మన్ , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో కుష్ఠువ్యాధి సర్వేపై శిక్షణ



సుండుపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త :

రాయవరం పిహెచ్‌సిలో శనివారం కుష్ఠువ్యాధి సర్వేపై ఎఎన్‌ఎం, సిహెచ్ ఒలకు, ఆశాలవర్కర్‌లకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారని డాక్టర్ శేఖర్ రెడ్డి తెలిపారు. నవంబర్ 17 నుండి 31 వరకు కుష్ఠువ్యాధిపై సర్వే జరగనుందని, మండలంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని, ఎవరైనా స్పర్శలేని, ఎర్రని రాగి రంగు మచ్చలు గల వ్యక్తులను గుర్తించి సిబ్బందికి తెలపాలన్నారు. కుష్టురోగులకు ముందుగా గుర్తిస్తే కేవలం 6 మరియు 9నెలలో వ్యాధి నయం అవుతుందనే అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని ప్రజలందరు సిబ్బందికి సహకరించాలని, స్పర్శలేని మచ్చలు ఉంటే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపి హెచ్ఒ వీర నారాయణ, సిహెచ్ఒలు, ఎఎన్ఏంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నూతన భోజనశాల షెడ్డుకు భూమి పూజ

ముద్దనూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఉప్పులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతన భోజన శాల గదిని నిర్మించేందుకు పాఠశాల పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి నగదును సమకూర్చడంతో శనివారం మండల విద్యాశాఖ అధికారులు అన్నయ్య, నాగేశ్వర నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు వారు విద్యను అభ్యసించిన పాఠశాలకు తమ వంతు సహాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు సంజీవప్ప, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ప్రతాప్ ఆచారి, వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రపై అవగాహన ర్యాలీ




ముద్దనూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:

పట్టణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతనే సమాజ పరిశుభ్రతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఇంటి ఆవరణలో తడి పొడి చెత్తను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేరువేరుగా ఇచ్చి సహకరించాలని పంచాయతీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు అవగాహన ర్యాలీ చేపట్టారు. కూడలిలో మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని రక్షించడానికి చెట్లను నాటి పర్యావరణ రహితమైన సోలార్ విద్యుత్ వంటి వాటిని వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు ఏపీవో గంగయ్య ఏపీఎం అపర్ణ, వెలుగు సీసీలు రామాంజనేయరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో రైతులకు ఉలవల పంపిణీ

తంబళ్లపల్లె నవంబర్ 15 ప్రభాతవార్త ః



మండలంలోని రైతులకు శనివారం సబ్సిడీ ఉలవలు పంపిణీ చేశారు. ఉదయం తంబళ్లపల్లె, పరసతోపు సచివాలయాలలో ఎఈఓలు సురేష్, రెడ్డిశేఖర్‌ల ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు నరసింహులు, ముద్దల దొడ్డి వెంకటరెడ్డిలు రైతులకు సబ్సిడీ ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈఓలు మాట్లాడుతూ మండలానికి 200 క్వింటాళ్లు వచ్చాయని 10 కిలోల ఉలవలు సంచి రూ120 చొప్పున పాస్‌బుక్ కలిగిన రైతులకు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, రామచంద్ర, సుధాకర, శివకుమార్, సుధాకర్ రెడ్డి, జనసేన మండల నాయకుడు ఎద్దులవారికోట నరసింహులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కుల జన గణన చేపట్టాకే

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి


కడప కార్పొరేషన్ నవంబర్ 15 ప్రభాతవార్త:



కుల జన గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేశారనీ బీసీ సంక్షేమ సంఘం కడప జిల్లా ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్‌లు పేర్కొన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయంగా ప్రకటించాలని కోరడమైందన్నారు. ఈ పిల్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ నేతృత్వంలో ధర్మాసనంవిచారణ జరపనుందనీ వెల్లడించారు. శనివారం కడపలో విలేకరులతో వారు మాట్లాడుతూ బీసీ కుల జనగణన, ఏబిసిడి వర్గీకరణ చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జనగణనతో పాటే సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించి, ఆపై జనాభా దామాషా మేరకు బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కళ్యా సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివిక్రమ్, నగరకమిటీ ప్రధాన కార్యదర్శి హరి కుమార్, సూరీడు జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రచార కార్యదర్శి రానా ప్రతాప్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

తొండూరు నవంబర్ 15 ప్రభాతవార్త:



గ్రామంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన త్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు కార్యక్రమంలో భారీ పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయంలోని అన్ని రకాల పుస్తకాలను స్థానిక తొండూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరిచయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 30 పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ను గ్రంథాలయాధికారి స్వరూప రాణి ఏర్పాటు చేయడం జరిగినది. ప్రతిరోజు గ్రంథాలయమునకు అందరూ వచ్చి న్యూస్ పేపర్స్ గాని కథల పుస్తకాలు గానీ అన్ని రకాలుగా చదువుకుని వెళ్ళవచ్చునని తెలియజేశారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

తంబళ్లపల్లె నవంబర్ 15 ప్రభాతవార్త ః



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీలో వైకాపా నాయకుడు సంతకాల సేకరణ చేపట్టారు. ఉదయం మండల పార్టీ అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీపీ శ్యామలా కోటిరెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు రేణుమాకులపల్లి పంచాయతీలోని గ్రామాలలో ముమ్మరంగట పర్యటించి నేటి కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గడుతూ గత పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలీ, శ్రీరాములు, తాళ్ల చంద్రశేఖర్, పాపి నాయుడు, ఎంపీటీసీలు కరీముల్లా, మహేష్, వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాంబశివారెడ్డి, శ్రీరాములు, రామ్మూర్తి, వెంకటరమణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పెద్దమండెం నవంబర్ 15 ప్రభాతవార్త


మాట్లాడుతున్న స్పెషలాఫీసర్ లక్ష్మీ ప్రపతి

మండలంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా గ్రామ వార్డు సచివాలయ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి అన్నారు. శనివారం మండలంలోని రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రజల సమస్యలపై సత్వరమే పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత నీతి కలుషితం మురికినీటి కాలువలు పరిశుభ్రత వాటిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో వాతావరణ కాలుష్యంతో ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో కోరినేషన్ పాకింగ్ పనులు చేపట్టి దోమల ప్రబలకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తేజస్వి ఎంపీడీవో శ్రీధర్ విఆర్వోలు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

చిన్నమండెం నవంబర్ 15 ప్రభాతవార్త:



58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిన్నమండెం శాఖ గ్రంథాలయంలో 15వ తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రదర్శనకు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పుస్తక ప్రదర్శన నందు ఎన్నో రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ బుక్స్ మరియు నీతి కథలు బుక్స్ మరియు జనరల్ నాలెడ్జ్ బుక్స్ ఫ్రీడమ్ ఫైటర్ హిస్టరీ జాతీయ నాయకుల చరిత్రలు భగవద్గీత రామాయణం మహాభారతం భాగవతం మొదలగు బుక్కులు అన్నియు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగినది. కొంతమంది విద్యార్థులు వాళ్లకు నచ్చిన బుక్స్ చదువుకోవటానికి ఇంటికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు రెడ్డి శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు మృతి

మదనపల్లె క్రైమ్, నవంబర్ 15 ప్రభాతవార్త.



రోడ్డు ప్రమాదంలో ఓ దివ్యాంగుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మదనపల్లిలో చోటు చేసుకుంది. మదనపల్లి పట్టణం బస్సునికొండలో నివాసం ఉన్న లేట్ రామప్ప కుమారుడు శంకర (42) పుట్టుకతోనే దివ్యాంగుడు కావడంతో ఏ పని చేయలేక చెల్లెలు రమణమ్మ ఇంటి వద్ద ఉండేవాడు. శంకర శుక్రవారం సాయంత్రం పుంగనూరు బైపాస్ రోడ్డు సాయిబాబా గుడి వద్ద వెళ్లాడు. అక్కడ గేటు వద్ద నిలబడి ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో శంకర అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సోదరుడు వేమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కళా వెంకటరమణ తెలిపారు.

## గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా పుస్తక ప్రదర్శన


మైదుకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త:



మైదుకూరు శాఖా గ్రంథాలయం నందు రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా హై స్కూల్ విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తక ప్రదర్శన వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మనోహర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఏ.రాముడు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి: సీపీఎం

గాలివీడు, నవంబర్ 1(ప్రభాతవార్త):



అరవీడు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీ సమస్యలను పరిష్కరించాలని సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి పోతగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సుమారు వంద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించినప్పటికీ అవసరమైన మౌలిక వసతులు అందించకపోవడంతో పేదలు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం కాలనీలో రహదారి, వీధిదీపాలు, సిమెంట్‌రోడ్లు, మంచినీటి సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించి, ఉచితంగా తాగునీటిని సరఫరా చేసి చర్యలు తీసుకోవాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండెం సుధీర్‌కుమార్, గాలివీడు మండల నేతలు సి.వీరభద్ర, పి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం

రామసముద్రం,నవంబర్15 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం చెంబకూరు గ్రామ పంచాయతీ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ ప్రాంగణంలోని పరిసరాలను శుభ్రం పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజ, పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్, విఆర్వో రమణ, అగ్రికల్చర్ ఆఫీసర్ అహ్మద్, మహిళ పోలీస్ చందన, డిజిటల్ అసిస్టెంట్ రేవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్, వెల్ఫేర్ అసిస్టెంట్ అనూష, రంగాని వెంకటేష్,కొండప్ప,రమణ, జన, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కార్తీక వన మహోత్సవాలు

సిద్ధవటం నవంబర్ 15 ప్రభాతవార్త



జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు కార్తీకవన మహోత్సవాలలో భాగంగా సిద్ధవటం రేంజ్ పరిధిలోని ఎగువపేటలోని శ్రీ నలంద హైస్కూల్ కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల ద్వారా మొక్కలు చాటించారు. గొల్లపల్లి, చలమారెడ్డి కొట్టాలు, ఎస్ రాజంపేట గ్రామాలలో ప్రజలకు మొక్కలు పంపిణీ చేసి, అటవీ చట్టాలు, పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ, వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ఓబులేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ ఓబులేష్ ఎఫ్‌బిఓలు ఆది విశ్వనాథ్, మధు, పెంచల్ రెడ్డి, ఏబిఓ హైమావతి దేవి మరియు ఇతర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే నాణ్యమైన బోజనం

వేంపల్లె: నవంబర్ 15 (ప్రభాత వార్త):



కూటమి ప్రభుత్వం విధ్యార్థులకు నాణ్యమైన బోజనం అందిస్తోందని టీడీపీ నాయకులు వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చెర్మన్ సింగారెడ్డి జయచంద్రారెడ్డి, అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్య కుమార్‌లు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజన పథకంను పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి భోజన నాణ్యత, రుచి, శుభ్రత, పరిమాణం వంటి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పదవిలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో విస్తృతమైన మార్పులు తీసుకొస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ఆహార నాణ్యతపై కఠినమైన పర్యవేక్షణ వంటి చర్యలను వేగవంతం చేసిందని తెలిపారు.

## సింగారూ.. మిగిలిపోయిన హామీల మాటేమిటి?..

వేంపల్లి: నవంబర్ 15 (ప్రభాత వార్త):



రాష్ట్రంలో టిడిపి కూటమి పార్టీలు అధికారం లోకి వచ్చి 17 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటికీ కూడా సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలను అమలు చేయకపోవడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగ భృతి ఇంకా అమలు చేయలేదని, రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారు. ఈ 17 నెలల కాలంలో ఒక్కొక్కరికి రూ.51 ఎగ్గొట్టడం జరిగింది. కనీసం వచ్చే డిసెంబర్ నుంచైనా అమలు చేయాలన్నారు. ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పింఛన్ అమలు చేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త



స్థానిక రాని తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రలో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తచెదారని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ తమటం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశమని, అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎలాంటి రోగాలకు గురి కాకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు.

## కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు నవంబర్ 15 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు మరియు టిడిపి పట్టణ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి రుచికరమైన భోజనం ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ ప్రసాద్ బంగి శివ జయచంద్ర విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మూర్చవ్యాధిపై క్యాంపు నిర్వహణ

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్టవద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో మూర్చవ్యాధిపై ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ గోపాలన్ శివనారాయణ విజయవాడ జీబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థల సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒక్కసారి ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మూర్చవ్యాధిపై వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. మూర్చవ్యాధితో ఇబ్బందులు పడుతున్నవారు వైద్యశిభిరానికి హాజరై ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చునన్నారు.

## భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలు

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా జోనల్ కార్యాలయంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్ అధ్యక్షతన శనివారం భగవాన్ బిర్సాముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి పులిరెడ్డి నరేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ బిర్సాముండా బ్రిటీష్‌పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన ఆదివాసి నేత, స్వాతంత్ర్య సమరయోధుడని ఆదివాసి హక్కులు, స్వయం పాలన కోసం ఆయన చేసిన పోరాటం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ఓసూరి కిరణ్‌కుమార్, నారధరెడ్డి, అడపా సురేంద్ర, అంజలి, రమేష్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

## మంత్రుల పర్యటనపై ఒరిగిందేమీ లేదు

వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్




మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :

ముగ్గురు రాష్ట్ర మంత్రులు మదనపల్లెలో పర్యటించినా ఒరిగిందేమి లేదంటూ వైకాపా నియోకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఏద్దేవా చేశారు. శనివారం మదనపల్లె రూరల్ కురవంక పంచాయితీ భువనేశ్వరి ఆలయ సమీపాన కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ మాట్లాడుతూ మదపల్లె మెడికల్ కళాశాల అభివృద్ధి, చిప్పిలి, బండకాడపల్లె సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు, రోడ్ల విస్తరణ, కొత్తగా రోడ్లు ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వని మంత్రులు పర్యటనతో ఒరిగిందేమి లేదన్నారు. కూటమి మంత్రులు మదనపల్లె పర్యటనలో అభివృద్ధి విస్మరించారని, స్పష్టమైన హామీలు ఇవ్వలేక పోయారన్నారు. మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని రద్దు చేస్తామని చెప్పలేని మంత్రులతో అభివృద్ధి మాట ఎలా వస్తుందన్నారు. మదనపల్లె కేంద్రంగా జరిగిన కిడ్నీ రాకెట్‌పై ఎలాంటి చర్యలు తీసుకొన్నారని, హాస్పిటల్‌ను సీజ్ చేసి, సిట్, సిఐడి, సిబిఐ విచారణ చేయించాల్సిందిపోయి ఆఊసే ఎత్తకుండా మంత్రులు జారుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మదనపల్లె నుంచి బెంగుళూరు, రామసముద్రం, నిమ్మనపల్లె రోడ్డు గుంతల మయంగా మారి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా మంత్రులు పట్టించుకోకుండా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఓట్‌చోరీ దాగుందా

కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎస్‌కె.బాషా

మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :



బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఓట్ చోరీ దాగుందని కాంగ్రెస్ పారీట మైనారీట సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్‌కె.బాషా అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తుండడం ఇందుకు నిదర్శమన్నారు. బీహార్‌లో పోలింగ్ ముగిసే చివరి సమయంలో ఓటు శాతం విజయావకావాలపై తీవ్రంగా ప్రభావితం చేయడం పరిగణలోకి తీసుకోవాలన్నారు. జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో ఇదే తరహాలో ఫలితాలు రావడంపై ప్రజల్లో అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమీషనర్ పారదర్శకంగా ఎన్నికలు జరగడానికి బ్యాలెట్ పద్ధతిల ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని కరారు. 2029లో జరిగే ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణతో పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తామన్నారు.

## విద్యుత్ చార్జీలపై మాటతప్పిన ప్రభుత్వం

బద్వేలు ,నవంబర్ 15, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిట్కు 13 పైసలు తగ్గించి ప్రజలను మోసగిస్తూ సర్దుబాటు పేరుతో కూటమి ప్రభుత్వ పాలనలో ఇప్పటికే 18,243 కోట్లు ప్రజలపై భారం మోపి మరో మారు 12,771 కోట్లు విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు రంగం సిద్ధం చేయడం దుర్మార్గమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్. చంద్రశేఖర్, కే. జకరయ్యలు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో వివిధ వార్డులలో పర్యటించి విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకొని నెల్లూరు రోడ్డులోని వైయస్సార్ సర్కిల్ నందు విద్యుత్ బిల్లులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకీ విద్యుత్ బిల్లును పెరుగుతుండగా తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేయడం వల్ల ప్రజలు విసిగిపోతున్నారని, విద్యుత్ బాదుడు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దగా చేసిందన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి ప్రజలపై భారం వేయకుండా చూడాలని అందుకు ప్రజలు కూటమి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులు పట్టణం గుండా నడపాలి

పీలేరు, నవంబర్ 15 ప్రభాతవార్త:



నిరసన తెలుపుతున్న దృశ్యం

పీలేరు పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు నడపాలని శనివారం ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్‌తేజ, జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తదుపరి అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనుంజయులుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పిలేరు పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను సాకు చూపుతూ ఆర్టీసీ బస్సులు పట్టణమధ్య గుండా నడపడం లేదని, దీనివల్ల రోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి మునుపటిలానే వస్తే, విద్యార్థులు కళాశాలల సమీపంలోనే దిగే అవకాశం ఉంటుంది. ఇది వారికి సమయాన్ని, ఖర్చును ఆదా చేస్తుందన్నారు. పీలేరు పట్టణంలో ఆర్టీసీ బస్సు మార్గాలను తక్షణం పునరుద్ధరించి ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యం కల్పించవలసిందిగా NSUI విద్యార్థి సంఘం తరఫున కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద కిషోర్, వాసు, నీరజ్, లికిత్ గురు, రామ్, గోకుల్, లక్ష్మణ్, షాన్వాజ్, ఉస్మాన్, రకీబ్, షబీర్, ఆఫాన్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం

తంబళ్లపల్లె నవంబర్ 15 ప్రభాతవార్త ః



ప్రతి విద్యార్థి గ్రంథాలయంలోని పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని ఎంఈఓ త్యాగరాజు హితవు పలికారు. శనివారం గ్రంథాలయంలో ఆయన పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని దేశ స్వాతంత్ర సమరయోధులు, సైన్స్ పరిజ్ఞానం, పురాతన కళలు, సాహిత్యం, నీతి కథలతో భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జిలాని భాష, ఉపాధ్యాయురాలు పద్మావతి, రిటైర్డ్ విఆర్ఓ పద్మనాభరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు

నిమ్మనపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త



బీహార్ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించినందుకు మండల బిజెపి నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించినందుకు నిమ్మనపల్లె బస్టాండులో మండల బిజెపి నాయకులు సునీల్ రెడ్డి, భవాని శేఖరయ్య, సోమశేఖర్, నాగరాజు, రమణ, పరమేశ్వర్ ఇతర నాయకులు కలిసి సంబరాలు జరుపుకున్నారు.

